MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 306 | గురువారం 4 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలి

- శాఖల మధ్య సమన్వయంతోనే వరద నష్టాలను తగ్గించగలం
- ఎవరికి వారు ఉంటామంటే క్రైసిస్ మేనేజ్మెంట్ చేయలేం
- మరమ్మతులు, నిర్మాణాలు, తాత్కాలికం కాకుండా శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలి
- ఎరువుల పంపిణీలోనూ సమన్వయలోపం వల్లే సమస్యలు వస్తున్నాయి




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి కామారెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా.. అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. - మిగతా 3లో

# ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షలు

- ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.63 కోట్ల కుటుంబాలకు ఈ హెల్త్ పాలసీ
- ఎన్డీయే భాగస్వామ్య పక్షాలపై విమర్శలు వస్తే గట్టిగా తిప్పికొట్టాలి: సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాలి



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబి నెట్ సమావేశంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఈ పాలసీని అమలు చేయనున్నారు. ఈ విధానం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.63 కోట్ల కుటుంబాలకు ఈ హెల్త్ పాలసీ వర్తించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 2,493 నెట్‌వర్క్ ఆసు పత్రుల్లో హైబ్రిడ్ విధానం ద్వారా ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందజేయనుంది. హైబ్రిడ్ విధానం కిందే మొత్తం 3,257 చికిత్సలను పూర్తి ఉచితంగా అందిస్తారు. ప్రీ-ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ ద్వారా కేవలం 6 గంటల్లోనే అనుమతులు మంజూరు చేసే విధానం - మిగతా 3లో



# యూరియా కృత్రిమ కొరత అవాస్తవం

- పారదర్శకంగా పంపిణీ చేస్తున్నాం
- ఈ-కేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల అవసరాలను దష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా, పంపిణీని ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి అవసరమైనంత యూరియా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తూ, ఎక్కడా కొరత తలెత్తకుండా తగినన్ని నిల్వలు సిద్ధం చేశామని, ఏవైనా అవకతవకలు లేకుండా రైతులకు నేరుగా యూరియా చేరేలా కఠిన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనమే - మిగతా 3లో

## కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారికి
# టిటిడి చైర్మెన్ పట్టువస్త్రాల సమర్పణ

**అంకుశం న్యూస్ చిత్తూర్ సెప్టెంబర్ 4**

కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం టిటిడి తరపున టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు పట్టువస్త్రాలు సమర్పించారు.కాణిపాకంలో గురువారం శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారి - మిగతా 2లో



## 22 నుంచి దసరా ఉత్సవాలు..
# భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు

- 11 రోజుల పాటు 11 అలంకారాల్లో దుర్గమ్మ వారు దర్శనమివ్వనున్నారు
- అమ్మవారి దర్శనార్థం లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రికి తరలి వస్తారని అంచనా
- ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది తలెత్తకుండా దుర్గమ్మ వారి దర్శనం సాఫీగా అయ్యేలా పకడ్బందీగా ఏర్పాట్లు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 22 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. 11 రోజుల పాటు 11 అలంకారాల్లో దుర్గమ్మ వారు దర్శనమివ్వనున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఇంద్రకీలాద్రి దిగువనున్న జమ్మిదొడ్డిలోని దుర్గ గుడి ఈవో కార్యాలయంలో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం - మిగతా 3లో



# మహ్మద్ ప్రవక్త చూపిన మార్గం సమాజానికి మార్గదర్శకం.

**సానా సతీష్ బాబు రాజ్యసభ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్**

**మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు**

**అంకుశం ప్రతినిధివిజయవాడ సెప్టెంబర్ 4**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని తెలంగాణ ఆంధ్ర లోని ముస్లిం సోదరులందరికీమిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లిం సోదరులకు రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.. మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబీ పవిత్రదినం ప్రజలందరికీ శాంతి, సహనము, కరుణ, మానవతా విలువలను గుర్తుచేస్తుందన్నారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు ప్రతి ఒక్కరిలో ప్రేమ, సోదరభావం ఉండాలని మహ్మద్ ప్రవక్త బోధించారని తెలిపారు.. ప్రవక్త బోధనలు మానవాళికి అనుసరణీయమని చెప్పారు. సత్యం, సమానత్వం, సేవా భావం వంటి మహత్తర సిద్ధాంతాలను అనుసరించమని ప్రవక్త బోధించారు.. ఆయన చూపిన మార్గం నేటికీ సమాజానికి మార్గదర్శకమన్నారు. ఈ పవిత్ర దినం అందరికీ శాంతి, సుఖసంతోషాలు నింపాలని, ముస్లిం సోదరులు ఆనందభరితంగా పర్వదినాన్ని జరుపుకోవాలని ఎంపీ సానా సతీష్ బాబు ఆకాంక్షించారు.



# యూరియా కృత్రిమ కొరత అవాస్తవం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ లక్ష్యమని, యూరియా సరఫరాలో అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేస్తూ, ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా సమద్ధిగా లభ్యమవుతుందని, తప్పుడు కథనాలు, మాటలు నమ్మొద్దని సూచించారు. యూరియా సరఫరా లో గత వైసిపి ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను అధికంగా మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. కత్రిమ కొరత సష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని అన్నారు. గత ప్రభుత్వం లో మార్క్ ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేసి గ్రామీణ రైతాంగానికి అందుబాటులో ఉంచిన విషయం గుర్తించాలని తెలిపారు. గతానికి భిన్నంగా మార్క్ ఫెడ్ : ప్రైవేట్ పంపిణీ నిష్పతి ని 50 : 50 నుండి 70:30 పెంచామని, మార్కె ఫెడ్ ద్వారా (ఆర్ ఎస్ కే, పీఏసీఎస్) 20% ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది దక్కుతుందన్నారు. 2021- 22 నుండి 2023 - 24 వరకు గత వైసిపి మూడు సంవత్సరాల సరాసరి యూరియా సరఫరా కేవలం 1,55,617 మెట్రిక్ టన్నులు కాగా ఈ ఒక్క సంవత్సరం(2025- 26)లో ఆగస్టు చివరి నాటికి 2,04,096 మెట్రిక్ టన్నుల యూరియాను



రైతులకు సరఫరా చేసామని అన్నారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31% శాతం గతం కంటే ఎక్కువ అని తెలిపారు. ఏ ఒక్క రైతుకు యూరియా అందని పరిస్థితి రాకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షఅని, రైతు శ్రేయస్సు కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. విజిలెన్స్ రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా, క్రమం తప్పని తనిఖీల ద్వారా అందుబాటు ధరలోనే మార్కెట్ లో యూరియా లభిస్తుందని, ఎటువంటి బ్లాక్ మార్కెట్ లేదని స్పష్టం చేశారు. ఎటువంటి రాద్ధాంతం చేయకుండా క్రమశిక్షణతో వరుసగా లైన్ లో సాగుతూ ఎరువులను తీసుకుంటున్న రైతులను మెచ్చుకుంటూ వాడుక భాషలో అందరికి అర్థమయ్యే విధంగా బఫె మాదిరిగా అన్న పదానికి వక్రభాష్యం పలకటం వైసీపీ వారి చౌక బారుతనానికి నిదర్శనని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపించి ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరపడం ద్వారా మన రాష్ట్రానికి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఇతర రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియాను కేంద్రం కేటాయించిం దని తెలిపారు. ఇప్పటివరకు గత ఏడాది కన్నా 87,880 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ పంటలకు రాష్ట్ర రైతాంగం వినియోగించిందన్నారు. రాష్ట్రంలో యూరియా సరఫరా, పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని, ఎక్కడ నిరసనలు లేవని ,వాటిని అణిచివేసే ధోరణి ఉత్పన్నం కాదని ఈ ప్రభుత్వం అటువంటి అణిచివేత పనులు చేయదని తేల్చిచెప్పారు. నల్లబర్లీ పొగాకు ,కోకో ,తోతాపురి మామిడి ,ఉల్లి ధరల విషయాలలో ఆ పంటలకు మద్దతు ధర లేకపోయినా సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో వాటిని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిన విషయాన్ని గోవర్ధన్ రెడ్డి గుర్తించాలని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈకేవైసీ చేయించుకున్న 47,161 మంది రైతులకు గురువారం మొదటి విడత లబ్ది రూ. 5000 చొప్పున మొత్తం 23.58 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు.

# 'ప్రభుత్వ నిరక్ష్యంతోనే తురకపాలెంలో మరణమృదంగం'

-మొదటిపేజీ తరువాయి

కిందటే వైఎస్సార్‌సీపీ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఏ మాత్రం పట్టించుకోలేదని పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం గ్రామంలోని ప్రజలకు రక్తపరీక్షలు జరిపించాలని, అస్వస్థతకు గురైన వారికి గుంటూరు జీజీహెచ్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, నిపుణులైన వైద్యులతో చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఎవరెవరు ఏం మాట్లాడారంటే...

## స్పెషలిస్ట్ డాక్టర్లను రప్పించాలి

గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో రెండు నెలలుగా దాదాపు 40 మందికి పైగా జ్వరం బారిన పడి అకస్మాత్తుగా చనిపోతున్నారు. మృతుల్లో 27 ఏళ్ల నుంచి 45 ఏళ్ల వారు కూడా ఉండటం కలవరపరుస్తోంది. వైఎస్సార్‌సీపీ తరఫున మృతుల కుటుంబాలను సందర్శించి వారితో మాట్లాడటం జరిగింది. వైయస్సార్సీపీ తరఫున గ్రామాన్ని సందర్శించి దీనికి గల కారణాలపై అన్వేషణ చేస్తే గ్రామానికి సరైన మంచినీటి సదుపాయం లేదని అర్థమైంది. క్వారీ గుంతల్లో నుంచి పైపులైన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకుకి నీటిని సరఫరా చేస్తున్నారు. ఆ నీరు తాగిన వారే రోగాల బారిన పడి చనిపోతున్నట్టు ప్రాథమిక అంచనాకు వచ్చాం. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితి లేదు. గుంటూరు నగరానికి ఈ గ్రామం నుంచి రోజూ 45 లక్షల నీరు వెళ్తున్నా, వీరికి మాత్రం సురక్షితమైన మంచినీరు దొరకడం లేదు. మృతులకు చికిత్స చేసిన డాక్టర్లతో మాట్లాడితే మిలినియోసిస్ అనే కొత్త బ్యాక్టీరియా ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతోందని రిపోర్టులు ద్వారా తెలుస్తోందని చెప్పారు. అపరిశుభ్ర పరిసరాలు, వాతావరణం, తాగునీటి కారణంగానే ఈ బ్యాక్టీరియా వ్యాప్తి చెంది మరణాలు సంభవిస్తున్నట్టు స్పష్టంగా అర్థమైపోతోంది. తక్షణమే ప్రభుత్వం ఓవర్‌హెడ్ ట్యాంక్ నీటి సరఫరాను ఆపేసి సురక్షిత మంచినీటి సరఫరా చేయాలని వైఎస్సార్‌సీపీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇక్కడున్న క్యాంపుల వల్ల గ్రామానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పీహెచ్ సీ డాక్టర్లతో ఏం ప్రయోజనం ఉండదు. మెడికల్ కాలేజీ నుంచి జనరల్ మెడిసిన్, మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ల నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లు రావాలి. గుంటూరు జనరల్ ఆస్పత్రిలో ఈ గ్రామస్తుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయాలి. సాధారణ మందుల ద్వారా ఈ వ్యాధిని అరికట్టడం సాధ్యమయ్యే పనికాదు. బాధితులకు మంచి మందులు తెప్పించి అందించాలి. ఇన్ఫెక్షన్ రాకుండా గ్రామస్తులు కూడా కనీస జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిని మరిగించి తాగాలి. స్నానం చేసే నీటిలో కూడా డెటాల్ వేసుకోవాలి.

## మైనింగ్ గుంతల్లో నీరు సరఫరా చేయడం వల్లే

సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి

గత రెండు నెలలుగా తురకపాలెం గ్రామంలో జ్వరాల బారిన పడి దాదాపు 40 మందికి పైగా చనిపోయారు. జ్వరాల బారిన పడి వారం రోజుల్లోనే చనిపోతున్న ఘటనలు రెండు నెలలుగా జరుగుతున్నాదానికి కారణాలను ప్రభుత్వం ఇంతవరకు కనుక్కోలేకపోయింది. పీహెచ్‌సీ డాక్టర్లతో



మాట్లాడితే శాంపిల్స్ పంపినా ఇంకా రిపోర్టులు రాలేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీతరఫున గ్రామాన్ని సందర్శించి మృతుల కుటుంబాలను కలిసి వివరాలను సేకరించాం.

వారు చెప్పిన దాని ప్రకారం జ్వరం రావడం, నాలుగైదు రోజుల తర్వాత తగ్గడం మళ్లీ రావడం, ఒళ్లు నొప్పులు, కండరాలు నొప్పులు వేధిస్తున్నాయని చెబుతున్నారు. ఆ తర్వాత తీవ్రమైన ఆయాసం, గుండెనొప్పి రావడంతో పాటు మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో చనిపోతున్నట్టు తెలిసింది. ఏడెనిమిది మంది ప్రభుత్వ ఆస్పత్రిలో కొంతమంది ప్రైవేట్ ఆస్పత్రిలో చనిపోయారని గ్రామస్తులు చెబుతున్నారు. కొంతమంది జ్వరం తగ్గిందని ఇంటికొచ్చినా మళ్లీ సమస్య రావడంతో ఆస్పత్రికి వెళ్లేలోపే మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలోని కాలువలు, వీధులన్నీ అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. రెండు నెలలుగా గ్రామస్తులంతా అపరిశుభ్రమైన వాతావరణ పరిస్థితుల్లో జ్వరాల బారిన పడి చనిపోతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వం తక్షణం స్పందించి రక్షణ చర్యలు తీసుకోకపోతే మరణాలు మరిన్ని సంభవించే ప్రమాదం కూడా లేకపోలేదు. గ్రామస్తులు కూడా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీటినే తాగుతున్నామని చెబుతున్నారు. గ్రామం నుంచి రోజుకి 45 లక్షల లీటర్ల నీటిని బోర్ల ద్వారా తోడేసి అక్రమంగా సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. మైనింగ్ గుంతల్లో నుంచి తోడిన నీటిని తాగడం వల్లే ఇలాంటి సమస్యలు తలెత్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీప్రభుత్వంలో మాదిరిగా విలేజ్ క్లీనిక్స్ అందుబాటులో ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ప్రభుత్వం తక్షణం గ్రామస్తుల నుంచి బ్లడ్, యూరిన్ శాంపిల్స్ తీసుకుని కల్చర్ టెస్టు చేయాలని వైఎస్సార్‌సీపీతరఫున డిమాండ్ చేస్తున్నాం.

## జ్వరంతో మొదలై మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో చనిపోతున్నారు

డాక్టర్ అశోక్

తురకపాలెంలో వరుస మరణాలకు గల కారణాలను అన్వేషించడానికి వైఎస్సార్‌సీపీతరఫున గ్రామాన్ని సందర్శించడం జరిగింది. చనిపోయిన ప్రతిఒక్కరూ జ్వరం, ఆయాసంతో బాధపడిన వారే. మృతులంతా మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో వారం రోజుల్లోనే చనిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇక్కడ జరుగుతున్న మరణాల మీద ప్రత్యేకంగా దృష్టిపెట్టాలి. ఈ గ్రామంలోని బాధితుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా స్పెషాలిటీ మెడికల్ వార్డును ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలి. గ్రామస్తులకు అవగాహన కల్పించాలి. గ్రామంలో మట్టి, నీరు కలుషితం జరుగుతోందని గుర్తించాం. గ్రామస్తులకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలి. పారిశుద్ధ్య పరిరక్షణ మీద కూడా ప్రభుత్వం దృష్టిపెట్టాలి.

## నెల క్రితమే కలెక్టర్‌కి వైఎస్సార్‌సీపీఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు

గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు

తురకపాలెంలో జరుగుతున్న మరణమృదంగంపై ప్రభుత్వం సీరియస్‌గా విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఒకే గ్రామంలో ఒకే రకమైన వ్యాధితో 40 మందికి పైగా చనిపోవడం మామూలు విషయం కాదు. వైఎస్సార్‌సీపీతరఫున మేము గ్రామానికి వస్తున్నామని తెలిశాకనే ప్రభుత్వం స్పందించింది. మాకున్న ప్రాథమిక సమాచారం ప్రకారం గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. గ్రామంలో బోర్ల ద్వారా తోడిన నీటిని ట్యాంకర్ల ద్వారా బయటకు సరఫరా చేస్తున్నారు. గ్రామస్తులకు మాత్రం (సంజీవయ్య గుంట) నుంచి క్వారీ గుంతల్లో నీటిని సరఫరా చేస్తున్నారని గుర్తించాం. ఈ గుంతల్లోకి నీరు కొండల్లో నుంచి వస్తుంది. ఆ నీటితోపాటు బ్లాస్టింగ్ మెటీరియల్ కూడా కలిసి నీరు కలుషితమవుతోంది. దీనిపై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి దృష్టి పెట్టాలి. మేం గ్రామంల పర్యటిస్తే తప్ప ఆరోగ్యశాఖ మంత్రిలో కదలిక రాలేదు. అధికారుల మీద నిప్పులు చెరిగారని టీవీల్లో బ్రేకింగులు వేసుకుంటున్నారు. కలుషిత నీటి సరఫరా జరుగుతోందని నెల క్రితమే జిల్లా కలెక్టర్‌కి నెల రోజుల క్రితమే వైఎస్సార్‌సీపీతరఫున ఫిర్యాదు చేసినా స్పందించలేదు. తక్షణమే గ్రామానికి ఆరోగ్యశాఖ మంత్రిని పంపించాలి. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించాలి. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలి. బాధితులకు న్యాయం జరిగేదాకా వైఎస్సార్‌సీపీ పోరాడుతుంది.

## మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

## మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి

మా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ ఆదేశాలతో నిద్రపోతున్న ప్రభుత్వాన్ని మేల్కొల్పడానికి వైయస్సార్సీపీ బృందం గ్రామంలో పర్యటించింది. మేం వస్తున్నామని తెలిసి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పర్యవేక్షణలో హడావుడిగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. దీనివల్ల ఏం ప్రయోజనం ఉండదని వారికి కూడా తెలుసు. గుంటూరు పక్కనే కూతవేటు దూరంలో తురకపాలెం గ్రామంలో రెండు నెలలుగా అకాల మరణాలు సంభవిస్తున్నా పట్టించుకోని దుస్థితికి ప్రభుత్వం సిగ్గుపడాలి. మృతుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. బాధితులకు న్యాయం జరిగేదాకా వైఎస్సార్‌సీపీపోరాడుతుంది. తురకపాలెం గ్రామ పరిస్థితులపై ప్రభుత్వం రిపోర్టు ఇవ్వాలి. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా సురక్షితమైన నీటిని సరఫరా చేయాలి' అని డిమాండ్ చేశారు.

# హమ్మయ్య..కొంత ఉపశమనం...

**కడప :** వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ కి చేరుకుని ఘన నివాళులర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా కుటుంబ సబ్యులు, వైసీపీ నేతల నివాళి ప్రతి ఏడాదీ జరిగేదే అయినా ఈసారి మాత్రం కాస్త ప్రత్యేకం. వైఎస్ఆర్ కుటుంబం ముక్కలు చెక్కలైపోయిందనే వార్తల నేపథ్యంలో.. ఆ ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టారు విజయమ్మ. కొడుకు జగన్ ని, కోడలు భారతిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా ముద్దు పెట్టుకున్నారు. తమ మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవనే సంకేతాలిచ్చారు. వైఎస్ఆర్ కుటుంబంలో జగన్, షర్మిల మధ్య ఆస్తి తగాదాలు మొదలై ఇద్దరూ వేరుపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాజకీయ వైరుధ్యం కూడా మొదలైంది. వైఎస్ వివేకా మరణంతో మరింత గ్యాప్ పెరిగింది. ఇక విజయమ్మ ఈ ఎపిసోడ్ లో కుమార్తె షర్మిలకే మద్దతివ్వడం, ఓ దశలో కంపెనీల్లో వాటాల విషయంలో జగన్ తో విభేదించడం, కోర్టుకెక్కడంతో వైఎస్ఆర్ కుటుంబం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. రాజకీయ ప్రత్యర్థులకు అనుకోని అస్త్రాలను చేతికందించింది. ఇటీవల కాలంలో వైఎస్ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబ సభ్యులంతా ఇడుపులపాయకు చేరుకున్నా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉండేది పరిస్థితి. ఆమధ్య విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా, మదర్స్ డే సందర్భంగా జగన్ సోషల్ మీడియా ద్వారా ఆమెకు శుభాకాంక్షలు చెప్పకపోవడం మరింత సంచలనంగా మారింది. అన్న-చెల్లి మధ్యే కాదు.. తల్లి-కొడుకు మధ్య కూడా మాటల్లేవనే ప్రచారం మొదలైంది. తల్లిని, చెల్లిని తన్ని తరిమేసిన జగన్ అంటూ ప్రత్యర్థి వర్గం తీవ్ర విమర్శలు చేస్తున్నా కవర్ చేసుకోలేని పరిస్థితి వైఎస్ కుటుంబానిది. సడన్ గా ఏమైంది..? గొడవలు మొదలయ్యాక ఇటీవల వైఎస్ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబమంతా ఒకేసారి కలసిన దాఖలాలు లేవు. ఒకవేళ కలసినా ఎవరికి వారే అన్నట్టుగా ఉండేవారు. కానీ ఈసారి సడన్ గా విజయమ్మ చొరవ తీసుకుని జగన్ తోపాటు భారతిని కూడా దగ్గరకు తీసుకోవడం ఆసక్తిగా మారింది. అసలు అత్తా కోడళ్లకు గొడవలు ఉన్నాయనే ప్రచారం నేపథ్యంలో వారిద్దరూ అన్యోన్యంగా ఉండటం వైసీపీలో సంతోషాన్ని నింపిందని చెప్పాలి. ఇక సాక్షి మీడియా కూడా ఈ ఫొటోల్ని హైలైట్ చేస్తూ వార్తలిస్తోంది. సోషల్ మీడియాలో సంబరం.. విజయమ్మ-జగన్ కలసిపోయారని, వైఎస్ఆర్ ఫ్యామిలీలో విభేదాలు సమసిపోయాయని సోషల్ మీడియాలో జగన్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అయితే షర్మిలతో ఆస్తి తగాదాలు తేలే వరకు ఈ వ్యవహారం నివురుగప్పిన నిప్పులా ఉంటుందనే చెప్పాలి. షర్మిల-జగన్ కలిస్తే అది సంచలనం కానీ, తల్లీ కొడుకులు కలవడంలో వింతేముంది అని ప్రత్యర్థులు కామెంట్లు చేస్తున్నారు. ఈ కామెంట్ల సంగతి ఎలా ఉన్నా.. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా వైసీపీకి విజయమ్మ పెద్ద ఊరటనిచ్చారనే చెప్పాలి. మెల్లగా షర్మిల కూడా అన్నతో సయోధ్యకు వస్తారని, వారిద్దరూ ఒక్కటైతే ప్రత్యర్థుల విమర్శలను గట్టిగా తిప్పికొట్ట వచ్చని వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు

## కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారికి టిటిడి చైర్మెన్ పట్టువస్త్రాల సమర్పణ

-మొదటిపేజీ తరువాయి

తిరుకల్యాణం సందర్భంగా టిటిడి తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతి ఏడాదీ బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మెన్ కు ఆలయ ఈవో పెంచెల కిషోర్ కుమార్, ఏఈవో రవీంద్ర బాబు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయ ప్రదక్షిణం చేసి గర్భాలయంలో స్వామివారికి వస్త్ర సమర్పణ చేశారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బొక్కసం ఇంఛార్జి గురురాజ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## 22 నుంచి దసరా ఉత్సవాలు.. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు

-మొదటిపేజీ తరువాయి

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అమ్మవారి దర్శనార్థం లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రికి తరలి వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది తలెత్తకుండా దుర్గమ్మ వారి దర్శనం సాఫీగా అయ్యేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అందులో భాగంగా త్వరలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. వారి సలహాలు, సూచనలతో భక్తులు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్, దుర్గ గుడి ఈవో శీను నాయక్‌తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

దసరా నవరాత్రుల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా.. వివిధ రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు విజయవాడకు తరలి రానున్నారు. అలా వచ్చే అమ్మవారి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

## ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షలు

-మొదటిపేజీ తరువాయి

అమల్లోకి రానుంది. రూ.2.5 లక్షల లోపు ఖర్చులను ఇన్సూరెన్స్ కంపెనీలు భరించనున్నట్లు సమాచారం. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వైద్య ఖర్చులు భరించనుంది. ఈ కొత్త పథకం 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల ఇతర కుటుంబాలకు వర్తించనుంది.

మరోవైపు, పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో రాష్ట్రంలో 10 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలలో కొత్త వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు కేబినెట్ అనుమతించింది.

అలాగే కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. నిల్వలు ఉండీ యూరియా అడ్జస్ట్ చేయలేకపోతున్నారని.. వైసీపీ అసత్య ప్రచారాన్ని కంట్రోల్ చేయడంపై దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం. వైసీపీ దుష్ప్రచారాలపై మంత్రులు, ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించాలని సూచించారు. సుగాలీ ప్రీతి కేసులో సీబీఐ విచారణ జరపాలని.. ఈ మేరకు సీబీఐ డైరెక్టర్ కు లేఖ రాయాలని సీఎం అధికారును ఆదేశించారు. సోషల్ మీడియా అడ్మిన్ బాధ్యతాయుతంగా ఉండేలా చూడాలని సూచించారు. కుప్పం కాలువలోకి నీళ్లు రావడం లేదంటూ సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.

### ఎన్డీయే భాగస్వామ్య పక్షాలపై విమర్శలు వస్తే గట్టిగా తిప్పికొట్టాలి: సీఎం చంద్రబాబు

ఎన్డీయే భాగస్వామ్య పక్షాలపై ఎలాంటి విమర్శలు వచ్చినా గట్టిగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సహచరులకు సూచించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాల్సి ఉందన్నారు. కూటమి పార్టీలుగా పరస్పరం సహకరించుకుంటూ.. ఎవరిపై ఎలాంటి విమర్శ వచ్చినా సమర్థంగా తిప్పికొడదామని తెలిపారు. కిలేడీ అరుణ వ్యవహారంలో అధికారులు సరైన రీతిలో స్పందించకపోవడం వల్లే నేతలు నింద పడాల్సి వస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. అరుణ.. రౌడీషీటర్ శ్రీకాంత్‌కు పెరోల్ ఇప్పించిన ఘటనలో అధికారులు కూడా స్పందించి ఉండాల్సిందన్నారు. సుగాలి ప్రీతి అంశంలోనూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై అధికారులు మాట్లాడితే బాగుండేదని మనోహర్ అభిప్రాయపడ్డారు.

## రెచ్చిపోతున్న సింహపురి గ్యాంగ్ లు

**నెల్లూరు :** నెల్లూరు ఒకప్పుడు ప్రశాంతంగా ఉండేది. పచ్చని పొలాలు.. పెన్నా నీటితో పండే ధాన్యపు సిరులతో కళకళలాడేది. అలాంటి నెల్లూరు ఇటీవల కాలంలో రౌడీషీటర్లకు నిలయంగా మారింది. నెల్లూరు కంటే పొరుగున ఉన్న ఒంగోలులో రౌడీషీటర్లు 1980వ దశకంలో ఎక్కువగా ఉండేవారు. సుపారీ గ్యాంగ్ లు కూడా ఒంగోలులో ఎక్కువగా ఉండేవి. హత్యలు, అత్యాచారాలు ఎక్కువగా ఒంగోలు ప్రాంతంలోనే జరిగేవి. కానీ మారుతున్న కాలక్రమంలో ఇప్పుడు ఆ జబ్బు ఒంగోలు నుంచి పక్కనే ఉన్న నెల్లూరుకు అంటుకున్నట్లే కనిపిస్తుంది. నెల్లూరులో రౌడీషీటర్లు ఎక్కువగా కనిపిస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లోనూ సుపారీ గ్యాంగ్ లుగా నెల్లూరోళ్లనే ఎంచుకుంటున్నారు. ఒంగోలు కొద్దిగా శాంతి భద్రతల విషయంలో సరైన దారిలో పయనిస్తుండగా నెల్లూరు మాత్రం గాడి తప్పిందన్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చెన్నైకి సమీపంలో ఉన్న నెల్లూరులో ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడే వారు ఎక్కువ. అలాగే బంగారు వ్యాపారులు కూడా అధికమే. అనేక మంది కళాకారులకు కూడా నాడు నెల్లూరు నిలయంగా ఉండేది. దివంగత ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం అక్కడ జన్మించి తన పాటలతో దేశాన్ని ఉర్రూతలూగించారు. ఇక సినిమా నటులకు కూడా నెల్లూరులో కొరతలేదు. చెన్నై పక్కనే ఉండటంతో ఉపాధి కోసం కూడా యువత ఎక్కువగా అక్కడకు వెళ్లి కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగించే వారు. కానీ నెల్లూరులో నేడు రౌడీ గ్యాంగ్ లు పెరిగిపోయాయి. రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ రౌడీషీటర్లు చెలరేగిపోతున్నారంటున్నారు. ఇటీవల నెల్లూరు సుపారీ గ్యాంగ్ ఒంగోలులో తెలుగుదేశం పార్టీ నేత వీరయ్య చౌదరి హత్యలోనూ నెల్లూరు గ్యాంగ్ ప్రమేయం ఉందని అందరికీ తెలిసిందే. అలాగే మలక్ పేట్ లో జరిగిన చందు రాథోడ్ హత్య కేసులో కూడా నెల్లూరోళ్ల ప్రమేయం ఉందని పోలీసులు అనుమానించారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ హత్యలు జరిగినా నెల్లూరు రౌడీ షీటర్ల ప్రమేయం ఉండటం కొంత ఆందోళన కలిగిస్తుంది. అక్కడ శాంతిభద్రతల వైఫల్యంతో పాటు రాజకీయ నాయకుల వైఖరి గతంలో కంటే మార్పు కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇటీవల రౌడీషీటర్ శ్రీకాంత్, అరుణల వ్యవహారం కూడా నెల్లూరులో కలకలం రేపింది. ఈ ఇద్దరి వెనక రాజకీయ నేతలు, పోలీసు అధికారుల ప్రమేయం ఉందన్న విషయమూ గుర్తించారు. శ్రీకాంత్ పెరోల్ విషయమూ వివాదంగా మారిన నేపథ్యంలో తాజాగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని హతమారిస్తే డబ్బులే డబ్బులంటూ రౌడీషీటర్లు మాట్లాడుకున్న వీడియో వైరల్ గా మారింది. ఈ వీడియోలో శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ తో పాటు మరికొందరు అనుచరులున్నారు. దీంతో నెల్లూరు రౌడీషీటర్లకు అడ్డాగా మారిందని పోలీసు రికార్డుల్లోకి కూడా ఎక్కింది. అయితే రౌడీషీటర్లు, రౌడీ మూకలు, సుపారీ గ్యాంగ్ లు పేట్రేగిపోవడానికి ప్రధాన కారణం పోలీసుల వైఫల్యమేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## ఛేనేతల కోసం కార్యక్రమం....

**గుంటూరు :** ఏపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా కీలక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను ఇంటి వద్దకే డెలివరీ చేసేలా చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు, రెడీ మేడ్ దుస్తులను ఆఫ్ లైన్, ఆన్ లైన్‌లోనూ అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి సవిత వివరించారు. చేనేత రంగం అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో నేతన్నల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# తురకపాలెం మరణాలపై సమగ్ర అధ్యయనం

## - ఉన్నతాధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశాలు



(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 4): గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలోని మరణాలకు దారితీసిన కారణాలను సమగ్రంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సాధారణ సరళికి భిన్నంగా జులై నుంచి సెప్టెంబరు 3వ తేదీ మధ్య 23 మరణాలు జరిగినప్పుడు.. అప్రమత్తం కావడంలో వెనకబడకూడదన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం మంత్రివర్గ సమావేశం ప్రారంభానికి ముందు తురకపాలెంలో మరణాలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డీఎంఈ డాక్టర్ రఘునందన్ లతో మంత్రి సమీక్ష జరిపారు. గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల్యాబ్ నుంచి వచ్చే బాధితుల రక్త నమూనాల పరీక్షల ఫలితాలకు అనుగుణంగా త్వరలో తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రజలందరికీ కిడ్నీల పనితీరు పరీక్షలు, హెచ్బీఎ1సీ (షుగర్), బీపీ టెస్టులు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. తురకపాలెం ఘటన నేపథ్యంలో సర్వైలెన్స్ వ్యవస్థలో తగిన మార్పులు చేయాలన్నారు. సమాచార సేకరణలో లోపం ఉండకూడదన్నారు. తురకపాలెంలో ఎక్కువగా నమోదైన మరణాలను ముందుగా గమనించి, విశ్లేషించడంలో జాప్యం జరిగిందని అధికారులు మంత్రికి వివరణ ఇచ్చారు. ప్రస్తుత వ్యవస్థలో క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది మరణాల వివరాలు, తగు కారణాల విశ్లేషణకు చేపట్టే ఏర్పాటు లేనందున తగు సమయంలో పసిగట్టలేకపోయారని అధికారులు వివరించారు. సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కష్ణబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మరణాల వివరాలు, కారణాల నమోదుకు చర్యలు చేపడతామన్నారు. తురకపాలెంలో క్షేత్రస్థాయి పర్యటన ద్వారా గుర్తించిన అంశాలను మంత్రికి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జి.రఘునందన్ వివరించారు. జులైలో 10, ఆగస్టులో 10, సెప్టెంబరు 3వ తేదీ వరకు ముగ్గురు ప్రాణాలు విడిచారన్నారు. తురకపాలెంలోని బాధితుల నుంచి సేకరించిన రక్త నమూనాల పరీక్షల ఫలితాలు రావాల్సి ఉందన్నారు. తురకపాలెంలోని పరిస్థితులు అదుపులో ఉన్నాయని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు డీఎంఈ డాక్టర్ రఘునందన్ తో పాటు ఇతర వైద్యుల బందం బుధవారం నాడు తురకపాలెం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం

## - ధర్మవరం నుంచి మన భాగస్వామ్యం అందరికంటే ఎక్కువగా ఉండాలి

## - పార్టీ శ్రేణులకు టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 4:** ఈనెల 10న అనంతపురం వేదికగా జరగబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభను విజయవంతం చేయాలని.. పార్టీ శ్రేణులకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంకి సంబంధించి ఆయన పార్టీ ముఖ్య నాయకులతో ధర్మవరంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. 10వ తేదిన సభకు ఎంత మంది వెళ్లాలి.. దీనికి ఇప్పటి నుంచి ఎలాంటి సన్నాహకాలు చేయాలన్న దానిపై చర్చించారు. పార్టీ నాయకుల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో కీలకంగా ఉన్న సూపర్ సిక్స్ ను ఏడాది కాలంలో విజయవంతంగా అమలు చేసిన ప్రభుత్వం మనదన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ప్రజలకు నేరుగా మేలు చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మెగా డీఎస్సీ వంటివి అమలు చేయడం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ ఆనందాన్ని మన జిల్లాలోనే పంచుకోవాలని పార్టీ పెద్దలు నిర్ణయించినట్టు శ్రీరామ్ తెలిపారు. గతంలో మనం చెప్పిన ప్రకారం జిల్లాలో 14నియోజకవర్గాల్లో గెలుస్తామన్నామని.. ఇది చేసి చూపించామన్నారు. ఇప్పుడు మనం ఈ సభను కూడా విజయవంతం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. సభకు ఇంకా 5రోజులు సమయం ఉన్నందున జన సమీకరణపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి కో-ఆర్డినేషన్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇందులో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రభాకర్, ధర్మవరం అబ్జర్వర్ నాగేంద్ర ప్రసాద్ ఉన్నారన్నారు. వీరితో కూడా రెండు రోజుల్లో సమావేశం ఉంటుందని శ్రీరామ్ తెలిపారు...

### టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు శశి విద్యాసంస్థలు రూ 1,01,11,111 విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 4:**టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ని క్యాంప్ కార్యాలయంలో కలిసి విరాళం డిడిని అందజేసిన శశి విద్యాసంస్థలు అధినేత బురుగుపల్లి రవికుమార్ దాత రవికుమార్ దంపతులను అభినందించిన చైర్మన్ బీఆర్ నాయుడు.

### ప్లాస్టిక్ రహిత పుట్టపర్తిగా మారుద్దాం


- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




**అంకుశం న్యూస్ పుట్టపర్తి సెప్టెంబర్ 4:** పుట్టపర్తి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మారుద్దామని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి మున్సిపాలిటీగా మారుద్దామని పుట్టపర్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోస్టర్ ను ఎమ్మెల్యేగా ఆవిష్కరించారు. పుట్టపర్తి పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పల్లె సిందూర పేర్కొన్నారు. పట్టణంలో ఫ్లెక్సీలు కూడా నిషేధించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశించారు. ప్లాస్టిక్ కవర్లు , ప్లాస్టిక్ బాటిల్లు విక్రయాలు పూర్తిగా నిషేధించేలా ప్రజల్లో మున్సిపల్ అధికారులు చైతన్యం తీసుకురావాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని బాగా తగ్గిస్తూ వాటిని పూర్తిగా నిషేధించేలా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకం ఎంతో ప్రమాదకరమని దీనివల్ల క్యాన్సర్ వంటి జబ్బులు ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి జనపనార సంచులు , బట్ట బ్యాగులు ప్రత్యేకంగా వాడితే ఎంతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఇకపై పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ , ఫ్లెక్సీలు వాడకం పూర్తిగా నిషేధించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు.

# రైతులందరికీ ఎరువులు ఇస్తాం


- .రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు :
- ఎంపీ కేశినేని శివనాథ్



**అంకుశం ప్రతినిధి విజయవాడ సెప్టెంబర్ 4:** రైతులు యూరియ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. జిల్లాలో రైతుల అవసరాల మేరకు పుష్కలంగా యూరియ అందుబాటులో వుంది. రాష్ట్రానికి ఎరువులు విస్తారంగా దిగుమతి అయ్యాయి. కేంద్రం 53 వేల టన్నులను విడుదల చేసింది. ప్రతి రైతుకూ ఎరువులు సరఫరా అయ్యేలా పటిష్ట చర్యలు చేపట్టినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రైతులకు ఎరువులు అందిస్తోందని.. యూరియాపై వస్తున్న అపోహలు నమ్మవద్దని, రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ తొలి విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయటంతో రైతులకు ఖరీఫ్ పంటల కోసం పెట్టుబడి సమస్య లేకుండా పోయిందన్నారు. రైతుల ఆనందం వైసీపీ నాయకులు చూడలేక లేని సమస్యను ఉన్నట్టు చూపిస్తూ రైతులను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. రైతులు ఎరువుల కొరత గురించి ఆందోళన చెందకుండా పంటల సాగు సాఫీగా సాగేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు.


# అధిక లాభాలను ఇచ్చే పంటలను సాగు చేయండి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, సెప్టెంబర్ 04:** తక్కువ నీటితో అధిక లాభాలను ఇచ్చే పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. గురువారం బుక్కపట్నం మండలం గూనిపల్లి, కొత్తచెరువు మండలం కేశాపురం, సోమందేపల్లి మండలాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ (PACS) కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి యూరియా స్టాక్ లభ్యతను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో వరిసాగుకు అధిక నీటి అవసరం ఉండటంతో, తక్కువ నీటితో అధిక లాభాలను ఇచ్చే పంటల సాగుకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. చిరుధాన్యాల సాగు, పండ్ల తోటల ఏర్పాటు ద్వారా రైతులు తక్కువ ఖర్చుతోనే మంచి లాభాలను పొందవచ్చని తెలిపారు.రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి, సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలన్నారు. దీంతో భూమి సారవంతంగా మారుతుందని , పంటల నాణ్యతతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మంచిదని కలెక్టర్ వివరించారు. వరి పంట నుండి ఇతర పంటలకు ప్రాధాన్యత ను ఇచ్చి పంటలను వేసుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన సూచనలు, సలహాలను తప్పక పాటించాలని అన్నారు. ఏ పంటకు ఎంత మోతాదు యూరియాను వాడవాల్సివుందో అంతే యూరియాను వాడాలన్నారు. ఎక్కువ యూరియా వాడకం వల్ల పంట, భూసారం తగ్గిపోతుందన్నారు. యూరియా పంపిణీలో రైతులకు టోకెన్ పద్ధతి ద్వారా సమయం తెలిపి పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీవో ఆనంద్ , డిసిఓ కృష్ణా నాయక్, వ్యవసాయ శాఖ అధికారి నటరాజ, తహసీల్దార్ నరసింహులు, సీఈవో ఆంజనేయులు, తదితర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 04:**ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్‌సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ దశదిన కర్మ కార్యక్రమంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొని,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత , మాజీ ఎమ్మెల్యేలు రౌతు సూర్య ప్రకాష్ రావు , జక్కంపూడి రాజా , ఎమ్మెల్సీ అనంత బాబు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,తూర్పు గోదావరి జిల్లా అధికార ప్రతినిధి), గుత్తుల రమణ (పెదపూడి మండల కన్వీనర్), నల్లమిల్లి విజయ్ రెడ్డి(రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి),సుందరపల్లి వీరభద్ర రావు(పార్టీ ఎస్సీ సెల్ నాయకులు), నల్లమిల్లి వేణు రెడ్డి(సోషల్ మీడియా) తదితరులు పాల్గొన్నారు.

### ప్రొఫెసర్ జి.వి రమణకు ఘన సన్మానం

- ఎస్కేయూలో ముందస్తు గురుపూజోత్సవం



**అంకుశం న్యూస్అనంతపుము, సెప్టెంబర్ 4 :**శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగాధిపతి ఆచార్య గిడ్డి వెంకట రమణకు గురువారం ఘన సత్కారం లభించింది. యూనివర్సిటీ ఎగ్జామ్స్ సెక్షన్ సిబ్బంది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సన్మానం చేశారు. యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యూషన్ గా బాధ్యతలు స్వీకరించి దాదాపు 5 సం.లకు పైగా నిర్విరామంగా సేవలందిస్తున్నారని ప్రశంసించారు. ఎటువంటి రిమార్క్ లేకుండా తన బాధ్యతలు నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థిని విద్యార్థులకు సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అంతే కాకుండా సామాజిక బాధ్యత గల అధికారిగా యూనివర్సిటీలో పేరు సంపాదించారని గుర్తు చేశారు. సమావేశాలలో చక్కని ప్రసంగంతో ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తారని పేర్కొన్నారు. ఇంతటి పేరు ప్రఖ్యాతలు గల ఆచార్య జి.వి. రమణను సన్మానించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ కె. శ్రీరాములు నాయక్, డిప్యూటీ రిజిస్ట్రార్ బి. ఉమాపతి గారు , పర్యవేక్షకులు మల్కారి ఆలూరు లక్ష్మణరావు, ఆర్.చంద్రశేఖర్, ఏ. రాజశేఖర్, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### . గోవిందరాజ స్వామి వారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ





**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 4:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో గురువారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఉదయం కల్యాణ మండపం నందు స్నపన తిరుమంజనం, శాత్తుమొర, ఆస్థానం చేపట్టారు. అనంతరం జాప్యం, మూలవర్లకు, ఉత్సవర్లకు ఉపసన్నిధి నుందు పవిత్ర సమర్పణ, విమాన ప్రాకారం, ధ్వజస్తంభం మరియు మాడ వీధులలో శ్రీ మఠం ఆంజనేయ స్వామి వారి ఆలయం వరకు తిరువీధి ఉత్సవం చేపట్టారు. సాయంత్రం ఉత్సవ మూర్తులకు తిరువీధి ఉత్సవం చేపట్టనుండగా, రాత్రి యాగశాలలో పలు వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ పెద్ద జీయర్, శ్రీ శ్రీ చిన్న జీయర్లు, టిటిడి డిప్యూడీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ లు, ఆలయ ఇన్స్పెక్టర్లు , అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

### నారాపుర వేంకటేశ్వర ఆలయంలో మహా పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవములు



**అంకుశం న్యూస్ కడప సెప్టెంబర్ 4:** కడప జిల్లా జమ్మలమడుగులోని శ్రీనారాపుర వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో గురువారం రాత్రి పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, కొలువు నిర్వహించారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం చేశారు.సాయంత్రం ఉత్సవమూర్తులను ఊరేగింపు వేడుకగా జరుగనుంది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అనంత చంద్రబాబు సభకు భారీగా ఏర్పాట్లు

## - ఎమ్మెల్యే దగ్గుపాటి, రాష్ట్ర, జిల్లా టీడీపీ నాయకుల వెల్లడి

## - సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభా ఏర్పాట్లను పరిశీలించిన నేతలు

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 4:** ఈనెల 10న అనంతపురం నగరంలో నిర్వహించబోతున్న సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ టిడిపి పార్టీ నిర్వహించనుంది. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా జరుగుతుండగా రాష్ట్ర, జిల్లా నాయకులు వీటిని పరిశీలించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నాయకులంతా ఈ సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించి.. నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి, సురేంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంటూరు మేయర్, టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు మాట్లాడుతూ రెండేళ్లలో తొలిసారి రాష్ట్రస్థాయి కార్యక్రమం జిల్లా కేంద్రంలో జరుగుతోందన్నారు. 10వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా ఎమ్మెల్యేలంతా వస్తారన్నారు. ఈ సభను పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తామని దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. నిన్నటి వరకు సూపర్ సిక్స్ పథకాలపై వైసీపీ దుష్ప్రచారం చేసిందని.. ఇప్పుడు హామీల అమలు తర్వాత కొత్త విష ప్రచారాలకు తెరలేపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో



యూరియా కొరత అంటూ ప్రచారం మొదలు పెట్టారని.. ఎక్కడా యూరియా కొరత అనేది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారో దేశమంతా చూస్తోందన్నారు. ఈ సభ ద్వారా తాము ఏం చేశామన్నది దేశం మొత్తం తెలిసేలా చెప్తామన్నారు. రాయలసీమ వాసుల కోరిక మేరకు అనంతపురం జిల్లాలో సభ నిర్వహిస్తున్నట్లు అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. ఇక్కడ 14 స్థానాలు టీడీపీ గెలిచిందని.. పార్టీ ఎప్పుడు ఏ కార్యక్రమం చేపట్టిన దిగ్విజయంగా పూర్తి చేస్తారన్నారు. అందుకే ఈ ప్రాంతంలో ద్వారానే సూపర్ సిక్స్ పథకాలు ఏ విధంగా సూపర్ హిట్ అయ్యాయన్నది వివరిస్తామన్నారు. మరోవైపు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఈ సభ విజయవంతం చేయడం మా బాధ్యత అని అన్నారు. అలాగే ప్రజలకు కూడా పెద్ద ఎత్తున తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి



అన్ని ప్రాంతాలకు నిరుస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో త్వరలో రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్ తరఫున నిధులు పెద్ద ఎత్తున వస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ.. ప్రజలకు ఒక సందేశం ఇవ్వడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సురేంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు ఫిరోజ్ అహ్మద్, మోహన్ కుమార్, సంగా తేజస్విని, వడ్డే భవాని, నెట్టెం బాలకృష్ణ, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేయండి మరొకరికి జీవితాన్ని ఇస్తుంది

- నేత్రదానంపై అపోహలు వద్దు...
- నేత్రదాన ప్రతిజ్ఞ చేయాలి..
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ,వి.

**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 4:** ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి అలవాటు చేసుకోవాలని దాని ద్వారా మరొకరికి కొత్త జీవితాన్ని ఇచ్చిన వారు అవుతామని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి ఉండాలని నేత్రదానంపై ఎలాంటి అపోహాలు పెంచుకోవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. తెలిపారు.గురువారం ఉదయం అనంతపురం లోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నేత్రదాన పక్షోత్సవాల కార్యక్రమాల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విస్తృతస్థాయిలో నేత్రదానం పై అవగాహన కార్యక్రమం చేపట్టడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. నేత్రదానం పై ప్రతి ఒక్కరిలోనూ అవగాహన అవసరమని తెలిపారు.




నేత్రదానం చేసి ఇతరులకు సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే ఒక వ్యక్తి తన కళ్ళను దానం చేయడం ద్వారా చూడలేని మరొకరికి చూపుని కల్పించినట్లు అవుతుందని తమ కళ్ళను మరొకరికి అమరిన కారణంగా వారి చూపుల్లో మృతులు సజీవంగా ఉండిపోతారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దానాలలో ముఖ్యంగా నేత్రదానం కూడా ఎంతో ప్రధానమైనదని కలెక్టర్ తెలిపారు.
అనంతరం రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ డా .లక్ష్మణ్ ప్రసాద్ విద్యార్థులతో నేత్రదాన ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమానికి విచ్చేసిన గవర్నమెంట్ కాలేజీ, ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ



కాలేజ్, ఏ కె ఎస్ ఎన్ మహిళా డిగ్రీ కాలేజీ, కె ఎస్ ఆర్ జూనియర్ కాలేజీ ల నుంచి 500 పైగా విద్యార్థులు వారి ప్రోగ్రామ్ ఆఫీసర్లు రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ నేత్ర కేంద్రము కమిటీ సభ్యులు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డా. సైదన్న శాస్త్రి, ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పద్మజ ఇతర సామాజిక సేవా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమై, టవర్ క్లాక్ సెంటర్, సప్తగిరి సర్కిల్ జిల్లాపరిషత్ మీదుగా తిరిగి ఆర్ట్స్ కళాశాల వద్ద ముగిసినది. ర్యాలీ ఆద్యంతం నేత్రదాన నినాదాలతో అవగాహతో ముందుకు సాగింది.

# నవాబ్ జాకీర్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీలో చేరిక


**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 4:** జాతీయ మానవ హక్కుల నాయకులు నవాబ్ జాకీర్ హుస్సేన్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీ శాలి దాదా గాంధీ ఆధ్వర్యంలో దాదా గాంధీ గారి చేతుల మీదుగా ఘనంగా పార్టీలోకి చేరడం జరిగింది . ఈరోజు అనంతపురం కాంగ్రెస్ పార్టీ కార్యాల నందు జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర. మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యువ నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో శాలీ దాదా గాంధీ గారు మాట్లాడుతూ ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ యొక్క పరిపాలన గురించి పరిపాలన ప్రజాస్వామ్యబద్ధంగా కాకుండా మత ప్రాతిపదికన జరుగుతున్న దాన్ని ఖండిస్తూ అదేవిధంగా గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధినే పైపై మెరుగులు దిద్దుతూ తాము చేసుకున్నట్లు ప్రచారాలు చేసుకోవడం భారతీయ జనతా పార్టీ గత 11 సంవత్సరాల నుంచి పరిపాలన చేతుల్లో ఉన్న అబద్ధాల ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అభివృద్ధిని ప్రశ్నించకుండా చేస్తోంది ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కాకుండా మత ప్రాతిపదికన జరుగుతున్నటువంటి కార్యక్రమాలను ఖండిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ రాజకీయ పార్టీ అయినా సరే అధికారంలో వచ్చాక రాజ్యాంగబద్ధంగా కుల మతాల కచ్చితంగా పరిపాలన సాగించాలని ప్రస్తుతం దేశంలో ధరల నియంత్రణ లేదని ఆర్థిక మాధ్యం పూర్తి పెరిగిపోతుందని నిరుద్యోగ సమస్య కార్మిక కర్షక రైతులు కుంటున్న సమస్యలను



పరిష్కరించడంలో పూర్తి వైఫల్యం చెందింది అలాగే బిజెపి పాలన చేపట్టినప్పటి నుంచి దేశంమైనార్టీల మీద అడవులు పెరిగిపోవడమే కాకుండా నేరాల సంఖ్య భారీగా పెరిగిపోయిందని చెబుతూ రాష్ట్రంలో కూడా ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా అరచేతిలో వైకుంఠం చూపిస్తూ కేవలం ప్రచారాలకే పరిమితమైందని సూపర్ సిక్స్ పథకాలు పేరు కోసమే తప్ప పూర్తిస్థాయి అమలు చేయడం జరగలేదని ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి రాహుల్ గాంధీ పార్టీలో కొత్తవారికి అవకాశం ఇస్తున్నట్లు ముఖ్యంగా యువతకు సామాజిక ఉద్యమకారులకు పెద్దపీట వేస్తున్నట్లు అందులో భాగంగా ఈరోజు పార్టీలోకి జాయిన్ అయినటువంటి సామాజిక కార్యకర్త జాకీర్ హుస్సేన్ అభినందనలు తెలియజేశారు.
పార్టీలో జాయిన్ అయినా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ చారిత్రాత్మక స్వతంత్ర సమర పోరాట%శీ% చేసిన మహా పుణ్యమూర్తులు స్థాపించిన ఏ పార్టీలోకి రావడం చాలా గర్వకారణంగా ఉందని తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం కోసం ఓటింగ్ విధానాన్ని ఏ విధంగా మ్యానుప్లేట్ చేస్తుందో ఈ వేముల ను వినియోగించే విధానం ఫేక్ ఓటర్స్ ను జాయిన్ చేయించే విధానం అక్రమ పద్ధతిలో ఏ ఏ నియోజకవర్గాల్లో ఏ విధంగా అనుమానం రాకుండా ఓట్లను తారుమారు చేయాలి ఏ విధంగా %జుఎవీ% లను వాడుకోవాలని ప్రీ ప్లాన్ గా చేస్తూ గెలుస్తున్న విధానం గురించి వివరిస్తూ దానికోసం రాహుల్ గాంధీ చేస్తున్నటువంటి మరో స్వతంత్ర పోరాటానికి రాజ్యాంగాన్ని కాపాడుకుంటే నే అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో దేశం అభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షించి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆంధ్ర రాష్ట్రంలో బలోపేతం చేయడంలో మరియు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవడంలో తన వంతుగా కృషి చేస్తానని మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో
కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గాజుల వాసు సిటీ బీసీ సెల్ ప్రెసిడెంట్ రామంజి ప్రసాద్ రెడ్డి సేవా డిస్టిక్ ప్రెసిడెంట్ హరి రాయల్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సర్మాస్ వలి. జిల్లా జనరల్ సెక్రెటరీ శంకర్ ఎన్ ఎస్ యు ఐ స్టేట్ జనరల్ సెక్రెటరీ నరేష్ ఎనుముల %చీూఖ×% జిల్లా అధ్యక్షులు వై ఓబులేసు. శాంత కుమార్ షఫీ పద్మావతి మరియు భారీ స్థాయిలో యువత పాల్గొనడం జరిగింది

## కేశినేని శివనాథ్ , ఎపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ భేటీ

**ఆలపాటి సురేష్ కుమార్ కు అభినందనలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్**



**అంకుశం ప్రతినిధివిజయవాడ సెప్టెంబర్ 4:** దసరా నవరాత్రులను జరుపుకునేందుకు విజయవాడ నగరం పదకొండు రోజుల పాటు “విజయవాడ ఉత్సవ్” పేరుతో చారిత్రక మరియు సాంస్కృతిక వైభవానికి చిహ్నంగా మారనుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ తో అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్, ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ భేటీ జరిగింది. ఈ సందర్భంగా, ఎంపీ కేశినేని శివనాథ్ దసరా నవరాత్రుల సందర్భంగా 11 రోజుల పాటు నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ గురించి వివరించారు. పర్యాటక, సాంస్కృతిక మరియు చారిత్రక వైభవానికి విజయవాడ వేదిక కానుంది.సినీ కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనడం, పద్య గద్య నాటక ప్రదర్శనలు, 40 ఎకరాల్లో ఎగ్జిబిషన్ ప్రదర్శన ఆకట్టుకోనుంది.కృష్ణా నదిపై కేరళ తరహాబోట్రేసింగ్నిర్వహించబడుతుంది. ప్రకాశం బ్యారేజీ వద్ద సిడ్నీ హార్బర్ బ్రిడ్జి తరహా బాణసంచా ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది.అంతరించిపోతున్న జానపద కళాకారులను ప్రోత్సహించడానికి గిన్నిస్ రికార్డు దిశగా ప్రదర్శనలు నిర్వహిస్తామని, ఈ ఉత్సవం దసరా పండుగ అంటే విజయవాడ అనే పేరు దేశమంతటా ప్రతిధ్వనించేలా ఈ ఉత్సవం జరుగుతుందని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు. అదే సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ కు క్యాబినెట్ హోదా కల్పించినందుకు ఎంపీ శివనాథ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## విద్యతో పాటు విలువలు, సంస్కారం విద్యార్థి దశలో నేర్చుకోవాలి...

**సత్యసాయి జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి**




**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 4:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ధర్మవరం శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులలో విలువలు పెంపొందించుటకు ప్రతిభ పాటవ పోటీలు.... వ్యాసరచన పోటీ అంశం:జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు విద్యార్థి దశలో ఆచరించదగిన విషయాలు మీ సొంతమాటలలో రాయండి? అని ఆదిత్య హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు 04.9.2025 తేదిన నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రతిభ కల్గిన విద్యార్థులకు ప్రథమశ్రేణి :ఎన్.శిరిలక్ష్మి (8వ తరగతి ), ద్వితీయశ్రేణి :డి.కీర్తన కాత్యాయని (8వ తరగతి ), తృతీయశ్రేణి :ఎం. రమ్యతేజ (8వ తరగతి ), వారికి బహుమతులు మరియు సర్టిఫికెట్స్ సత్యసాయి జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి చేతులు మీదుగా అందచేశారు. గాజుల సోమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యతో పాటు విలువలు, సంస్కారం విద్యార్థి దశలో నేర్చుకోవాలి అని తెలుపుతూ...హర్షం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వైస్ ప్రెసిడెంట్ మంజునాథ్,సెక్రెటరీ కోనాపురం సాయిప్రసాద్, అకాడమీక్ ఇంచార్జ్ జబివుల్లా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## RS పేటవర సిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 04:** RS పేట మామిడితోట లో వినాయక చవితి నవ రాత్రి మహోత్సవం సందర్భంగా శ్రీ వర సిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో RSపేట గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ అన్నపూర్ణకు అభినందనల వెల్లువ

**- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసిన డైరెక్టర్**





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 04:** రామచంద్రపురం నియోజకవర్గం నుంచి రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ గా ఎన్నికైన పెంకే అన్నపూర్ణ కు పలువురు అభినందనలు తెలియజేశారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెంకే సాంబశివరావు సతీమణి పెంకే అన్నపూర్ణ ను రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టీ సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి అన్నపూర్ణ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సిఫారసు మేరకు తనను డైరెక్టర్ గా నిర్మించారని కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ అన్నపూర్ణకు సత్యంతో పాటు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, పలువురు కూటమి పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

## ధర్మవరం చేనేత జాతీయ అవార్డు గ్రహీత జూజారే నాగరాజు ను అభినందించిన జిల్లా కలెక్టర్



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 4:** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ గారైన శ్రీ TS చేతన్ (IAS) గారు, చేనేత విభాగంలోని డిజైన్ డెవలప్మెంట్ నందు జాతీయ అవార్డు అందుకున్న జూజారె నాగరాజును అభినందించారు. చేనేత పట్టు చీరలకు పుట్టినిల్లు అయిన శ్రీ సత్య సాయి జిల్లాను దేశావ్యాపంగా గుర్తింపు తీసుకు వచ్చినందుకు జూజారె నాగరాజు కు అభినందిస్తూ, కేంద్ర ప్రభుత్వం వారు అవార్డు కింద ఇచ్చిన పంచంలోహాల తామర పత్రంను, సర్టిఫికెట్ లనుజిల్లా కలెక్టర్ చేతన్ పరిశీలించారు. ధర్మవరం చేనేత కార్మికుల తరుపున కలెక్టర్ గారికి జూజారె నాగరాజు ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో నాగరాజు తోపాటూ, ఏ డి హ్యాండ్లూమ్ రామకృష్ణ అప్ కో మేనేజర్ సుబ్బారావు పాల్గొన్నారు..

## ధర్మవరం లో తెలుగు నాడు గణపతి ఊరేగింపు



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 4:** గణేష్ నిమజ్జనం సందర్భంగా ధర్మవరం లో గురువారం తెలుగు నాడు గణపతి ని పట్టణం లో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమం లో తెలుగు మహిళలు విశేషం గా పాల్గొన్నారు.తెలుగుదేశం పాటలతో వినాయకుడిని ఊరేగించడం విశేషం. ట్రాఫిక్ ఎస్ ఐ.. ఎస్. వెంకటరాముడు బందోబస్త్ నిర్వహించడం జరిగింది.